కర్నూలు । నంద్యాల
వార్త
I జనవరి , 2024 సోమవారం పేజీలు 4

- ఆదివారం అర్ధరాత్రి హోరెత్తిన సంబరాలు
- రోడ్లపై సందడిచేస్తూ.. నూతన సంవత్సరానికి స్వాగతం..
- నగరం కేకులతో ఫుల్ జోష్ ..
- ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా.. పోలీసుల గస్తీ..

ఉమ్మడి జిల్లాలో ఆంగ్ల సంవత్సరం వేడుకలు అంబరాన్నంటాయి 2023కు వీడ్కోలు పలికి 2024 సంవత్సరాన్ని స్వాగతిస్తూ.. ఆదివారం రాత్రి నుంచి అన్ని వర్గాల ప్రజలు వేడుకలు జరుపుకున్నారు.. కుటుంబసభ్యులు స్నేహితులతో కలిసి కేక్‌లు కత్తిరించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దూరపు ప్రాంతాల్లో ఉన్నవారికి మొబైల్ ద్వారా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాత్రి సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసు వ్యవస్త పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కొన్ని చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు.. నోరూరించే ప్రత్యేక ఫుడ్ ప్యాకేజీలను ప్రకటించాయి. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం నుంచే బేకరీలు, స్వీట్ దుకాణాలు కొనుగోలు దారులతో నిండిపోయాయి. వివిధ ఆకృతులతో చేసిన కేకులు ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి. న్యూఇయర్ సంధర్బంగా ఆలయాలలో, చర్చీలలో మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు అర్ధరాత్రి నుంచే ఏర్పాట్లు చేసుకున్నారు. ఇక కుర్రకారు న్యూ ఇయర్‌ను స్వాగతిస్తూ.. బైకులపై చక్కర్లు కొడుతూ.. హాపీన్యూ ఇయర్ అంటూ కేరింతలు కొట్టారు..

నంద్యాల ప్రభాతవార్త ప్రతినిధి;

## ఉల్లాసంగా.. 2024 ఉత్సాహంగా..!

# హ్యాపీ న్యూ ఇయర్...

## : జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, జిల్లా కలెక్టర్

**కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**
నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.. 2024 సంవత్సరంలో జిల్లా ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ శుభం జరగాలని వారు ఆకాంక్షించారు.

ఇక ప్రతిపక్షాల ప్రచారాల వైపు చూసుకుంటే ప్రభుత్వ వ్యతిరేకం ప్రజల్లో తారాస్థాయిలో ఉంది. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ నాలుగున్నరేళ్లుగా అభివృద్ధి నిల్,అవినీతి ఫుల్లుగా ఈ ప్రభుత్వం దోచుకోవడం,దాచుకోవడం,ప్రజాశ్రేయస్సు పై ప్రశ్నించిన ప్రతిపక్షాలపై దౌర్జన్యం చేయడం,అక్రమ కేసులు పెట్టడం జైలుకు పంపడం తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదంటూ అటు ప్రెస్‌మీట్‌ల ద్వారా,ఇటు బహిరంగ సభల్లో ప్రచారం చేస్తూ ఈసారి గెలుపు జెండా ఎగరేసి తీరుతాం, ప్రభుత్వాన్ని కూల్చుతాం అంటూ ప్రతిపక్షాలు కాలర్ ఎగరేసి మరీ చెబుతున్నారు. ఇక తెలంగాణ ఎన్నికల ఫలితాలు అనంతరం ఆంధ్ర రాజకీయాలను పరిశీలిస్తే..?రోజురోజుకు రాజకీయం వాడివేడిగా తారాస్థాయికి చేరుకుందని చెప్పొచ్చు. గత కొన్ని రోజులుగా అధికార వైకాపా పార్టీలో అలకలు,చీలికలు,రాజీనామాలు,సీట్ల సర్దుబాటులతో,మాకే టికెట్లు ససేమిరా కావాలంటూ ఆశావాహులతో రోజురోజుకు రాజకీయం రంగు,రంగులు మారుతుండడం చూస్తున్నాము. ప్రతిపక్షాల వ్యూహాలను తీసుకుంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వబోమంటు అధినేతలు ఇప్పటికే జనసేన,టిడిపి కూటమిగా ఏర్పడి అధికార పార్టీ అసమ్మతి నేతలు మొదలు, అందరి కోసం ఎవరు మా పార్టీలోకి రావాలన్నా తలుపులు తెరిచే ఉంచామంటూ పాత(కొత్త) సామెత రాజకీయాలలో శాశ్వత శత్రువులు ఉండరు, శాశ్వత మిత్రులు ఉండరు అనేలా జరుగుతున్న పరిణామాలను రాష్ట్ర ప్రజలందరు గమనిస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలపై, ప్రజాతీర్పుపై 5కోట్ల కళ్లతో అధినేతలు,నేతలు ఎన్నికలలపై ధీమాతో కలలుగంటు ఎదురుచూస్తున్న ఈ విజయ నామ సంవత్సరం ఏ పార్టీకి అచ్చు వస్తుందో ఆయా ప్రాంతాల్లో గెలిచేదెవరో..? ఓడేదెవరో..? వేచ చూడాలి మరి..?

• వివరాలు 2లో

ఆదోని, ప్రభాతవార్త :

ఏపి ఎన్నికలపై ఎదురుచూస్తున్న అధికార పక్షానికి,ప్రతిపక్షాలకు,రాజకీయ నాయకులకు,పార్టీల శ్రేణులకు,కార్యకర్తలకు ఎన్నికల సంవత్సరం రానే వచ్చింది. నేడు ఈ నూతన సంవత్సరం ఎన్ని(కల)ల నామ సంవత్సరంగా పరిగణించవచ్చు. ఈ విజయనామ సంవత్సరం కోసం అధినేతలు,నేతలు ఎన్నిక(కల)లో ఉన్నారంటే..?ప్రస్తుత ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా ఎన్నడూ లేనివిధంగా సంక్షేమం,అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాము,దళారీ వ్యవస్థ లేకుండ కులం,మతం,ప్రాంతం బేధం చూడకుండా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు దారలంగా అందించిన ప్రభుత్వం మాదేనంటూ ఇక వచ్చేది మేమే,గెలిచేది మేమేనంటు గెలుపు ధీమాలో అధికార పక్షం నాయకులు వై నాట్ 175 అంటూ ఇప్పటికే ప్రతి మీటింగ్‌లో ప్రభుత్వ కార్యక్రమాలలో ఉదరగొట్టుకుంటు ప్రజాక్షేత్రంలో,ప్రజల తీర్పుతో మరొక్కసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రచారం చేస్తున్న సంగతి ఆంధ్రప్రజలు చూస్తున్నదే.



# ఎన్ని(కల)ల సంవత్సరానికి.. స్వాగతం..!

# దొంగతనాల కేసులో నిందుతులు అరెస్టు..!

**నందికొట్కూరు,డిసెంబర్ 31,ప్రభాతవార్త:**
వివిధ చోట్ల దొంగతనాలకు పాల్పడిన షేక్‌ఖాదర్ ఆలియాస్ గుండు, మిద్దె శ్రీనివాసులు, బోయ హారిప్రసాద్ అనే నిందుతులు మిడుతూరు మండలం రోళ్ళపాడు గ్రామ సమీపంలోని టర్నింగ్ వద్ద ఉన్నట్లుగా సమాచారం అందడంతో ఆదివారం ఉదయం 7.30 గంటలకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో రూరల్ సి.ఐ.ఓ.విజయబాస్కర్, మిడుతూరు ఎస్సై జగన్‌మోహాన్ సిబ్బందితో వెళ్ళి అరెస్టు చేసినట్లుగా ఆత్మకూరు డియస్పీ ఏ.శ్రీనువాసరావు తెలిపారు. ఆదివారం సి.ఐ.కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో డియస్పీ మాట్లాడుతు నిందుతులను అరెస్టు చేసి వారి నుండి 16.4.తొలాల బంగారు అభరాణాలు, 124 తులాల వెండి వస్తువవులు, ఒక సోని కంపెనీ టీవి, ఒక నెంబర్ లేని హీరో సూపర్ స్పెలెండర్‌ను స్వాధీనం చేసుకున్నామని మొత్తం వాటి విలువవ రూ.9 లక్షల 50వేలు ఉంటుందని ఆయన తెలిపారు. మిడుతూరు మండలం పీరుసాహెబ్‌పేట గ్రామానికి చెందిన రెడ్డివారి గోపాలమ్మ భర్త చంద్రశేఖర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 19వ తేదీన కేసు నమోదు అయిందన్నారు. అలాగే పైన కనపరిచిన ముద్దాయిలపై జూపాడుబంగ్లా, వెలుగోడు, కోడుమూరు పోలీసు స్టేషన్ల పరిధిలో కూడ దొంగతనాలకు పాల్పడినట్లుగా డియస్పీ తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సి.ఐ. ఓ.విజయబాస్కర్, మిడుతూరు ఎస్సై జగన్‌మోహాన్,





# టిడిపి కార్యాలయంలో.. నేడు మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా

**ఆత్మకూరు డిసెంబర్31,ప్రభాతవార్త:**
నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున్న తమ ఆదినేత శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అభినందనలు తెలియజేసేందుకు సోమవారం ఆత్మకూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కొత్త ఏడాది వేళ సత్సాంకల్పంతో ముందుకు వెళ్తామని ఆకాంక్షించారు. సైకో పాలనకు అభివృద్ధి, ఆనందం ఆరోగ్యంతో కూడిన మార్పును అందుకుందామన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు.





# ప్రజలకు అందాల్సిన కందికప్పు..
# భారీగా బ్లాక్‌మార్కెట్..!

- యం.డి.యు.ల చేతివాటం
- వారికి ఇచ్చాం మాకు సంభంధంలేదు డీలర్లు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రభుత్వం పేద ప్రజల కోసం రేషన్ కార్డుల ద్వారా అంధించే కందిపప్పు యం.డి.యు.ల చేతివాటంతో భారీగా బ్లాక్‌మార్కెట్‌కు తరలి పోతున్న సంభంధిఇత రెవెన్యూ శాఖ చోద్యం చూస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్టాక్ పాయింట్ నుండి రేషన్, చక్కెర, కందిపప్పు డీలరు చేరుతుంది. అక్కడి నుండి యం.డి.యు.లు తీసుకొని రేషన్‌కార్డు దారులకు పంపిణి చేయాలి ఇక్కడే అసలు కథ ప్రారంభం అవుతుంది. ఒక్కోక్క డీలర్ మాకు స్టాక్ 60శాతం లేదా 50 శాతం మాత్రమే వచ్చిందని ఎవరికి సంభంధించిన డీలరు ఆ యం.డి.యులకు అందజేస్తారు. అక్కడే యం.డి.యు.లు తమ చేతివాటం చూపిస్తారని తెలిసింది.

**నందికొట్కూరు,డిసెంబర్ 31,ప్రభాతవార్త:**
డిసెంబర్ నెలలో కందిపప్పు 46వ డీలరుకు 530 కిలోలకు బదులు360 కిలోలు స్టాక్ వచ్చింది. అలాగే 9వ వార్డు డీలరుకు 510 కిలోలకు గాను 400 కిలోల స్టాక్ రాగా పట్టణంతో పాటు గ్రామాలలోని డీలర్ల అందరికి ఇదే స్థాయిలో 50నుండి60శాతం అందినట్లుగా డీలర్లు తెలిపారు. వీటిని యం.డి.యు.లు తీసుకొని ఇంటింటికి రేషన్‌కార్డు ద్వారా పంపిణి చేయాలి కాని ఇక్కడనే యం.డి.యు.లు ప్రజలకు అందాల్సిన కందిపప్పును, చక్కెరను బ్లాక్ మార్కెట్ తరలిస్తారనే విమర్శలు వినిపిస్తాయి. యం.డి.యు.లు ఇంటి వద్దకు వచ్చినప్పుడు ముందుగా రేషన్ కోసం ఒకసారి వేలిముద్ర వేయిస్తారు, అనంతరం కందిపప్పు, చక్కెర కోసం మరోసారి వేలిముద్ర వేయిస్తారు అయితే కార్డుదారుడు రెండవ సారి వేలిముద్ర వేసిన ప్పుడు కందిపప్పు, చక్కెర తీసుకున్నట్లుగా ముద్ర

2లో

# శాప్ చైర్మన్‌ను కలిసిన వైసిపి నాయకులు చంద్రమౌళీ



**నందికొట్కూరు,డిసెంబర్ 31,ప్రభాతవార్త:**
నందికొట్కూరు వైసిపి యువనాయకులు ఎక్కలదేవి చంద్రమౌళీ ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డిని విజయ వాడలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రమౌళీ మాట్లాడుతు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సహా కారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా అయ్యాయన్నారు. మున్సిపల్, పంచాయితీ, ఎం.పి.టి.సి. పదవులలో 56 శాతం పదవులను బడుగు బలహీన వర్గాలకు ఇవ్వడం జరిగిందన్నారు. నవరత్నాలతో పాటు హామీ ఇవ్వని సంక్షేమ పథకాలను సి.యం.నెరవేర్చాడన్నారు.త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైసిపిని అధికారంలో వచ్చేలా కృషి చేసి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేలా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నాయకత్వంలో పని చేద్దామని ఆయన తెలిపారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో జాయింట్ కలెక్టరు ప్రత్యేకపూజలు

**మహానంది, డిసెంబరు 31, ప్రభాతవార్తః**
ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టరు టి రాహుల్ కుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వవచనం, స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఇఓ మధు, మహానంది తహాశీల్దార్ జనార్ధన్‌శెట్టి, డిటి శ్రీనివాసులు, వేదపండితులు రవిశంకర్ అవధాని తదితరులున్నారు.



## అధికార పార్టీ ఓటరుల చూపు...
# టిడిపి వైపు...!?

: మండలంలోనే చర్చనీయాంశంగా మారీన రాజకీయం
: పంచాయతీ కార్యదర్శి చేసిన అధికార దుర్వినియోగం
: నేడు మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా సమక్షంలో పార్టీలో చేరికలు
: అధికారుల పాలనపై ప్రజలో మార్పు వచ్చింది

ఒక్కప్పుడు ఆ గ్రామం పేరు చెబుతేనే అధికారుల గుండెలో గుబులు పుట్టేది రోజులు మారేకొద్ది ప్రజలో మార్పూ వచ్చిందని చెప్పడానికి ఇదే ఒక ఉదహారణ అని చెప్పవచ్చు. ఓటరులను డబ్బుతో ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రభావితం చేసే ఈ రోజులో ప్రజలకు అధికార పార్టీలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఆ గ్రామంలో ప్రజలు ఒకే తాటుపై రాజకీయం చేయాలనే ఆలోచన కలిగిందని చెప్పవచ్చు.

2లో



**ఆత్మకూరు డిసెంబర్31,ప్రభాతవార్త:**
ప్రస్తుతం రాష్టంలో మరో 3నెలలో ఎన్నికల వాతవరణం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అధికార పార్టీలో చిన్న చిన్న మనస్పర్ధలతో జరిగిన గ్రామీణ ప్రాంత రాజకీయాలు నేడు ఆత్మకూరు పట్టణంలో పెద్ద ఎత్తున్న చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు. గ్రామంలో ఉండే ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలందరు కలసి ఒకే తాటుపై నడుస్తూ అధికార ఓటరుల చూపుటిడిపి

# జనవరి 1న పోలీసు స్పందన రద్దు
## - ఎస్పీ కృష్ణకాంత్

**కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**



2024 జనవరి 1 వ తేదిన ఇతర కారణాల వలన కర్నూలు, పోలీసు స్పందన కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమమును తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమముకు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం " పోలీసు స్పందన కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని ఎస్పీ కృష్ణకాంత్ తెలియజేశారు .



# క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే క్రీడలకు మించిన సాధనం లేదు.

**: సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ.**

**కర్నూలు డిసెంబర్ 31.ప్ర భాతవార్త :** విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా క్రమశిక్షణ కలిగిన పౌరులుగా ఎదగాలంటే క్రీడలకు మించిన సాధనం లేదని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని ఎన్ఆర్ పేటలో ఉన్న శ్రీ లక్ష్మీ హైస్కూల్లో జరిగిన ఫిజికల్ ఫిట్నెస్ లో అర్హత సాధించిన సిలంబం (కర్రసాము) క్రీడ రెఫరీలు కోచ్ ల అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే గంజాయి, మాదకద్రవ్యాలు వంటి అలవాట్లకు బానిసలు అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి అలవాట్లకు దూరంగా ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు .క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోనూ రాణిస్తారని వివరించారు. మన దేశానికి సంబంధించిన ప్రాచీన విద్య అయినా సిలంబం ( కర్ర సాము) క్రీడ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడం అభినందనీయమని తెలిపారు. సుప్రసిద్ధ హాలీవుడ్ నటుడు బ్రూస్ లీ కూడా ఈ విద్యలో ఆరితేరిన నటుడని ఆయన చిత్రాలు చూస్తే ఈ క్రీడా గొప్పదనం తెలుస్తుందని వివరించారు. ప్రస్తుతం విద్యార్థులు స్మార్ట్ ఫోన్ల వినియోగం, ఎడతెరిపి లేకుండా టీవీలు చూడటం వంటి అలవాట్ల వల్ల చిన్న వయసులోనే ఊబకాయం, బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారని వివరించారు. అలాగే మారిన జీవనశైలి వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలంటే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు . సిలంబం లాంటి క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఆత్మ రక్షణతో పాటు ఇతరులకు ఉపయోగపడే విధంగా ఎదుగుతారని చెప్పారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులలో క్రమశిక్షణ ,అంకితభావం, ఏకాగ్రత, దేహదారుఢ్యం పెరగడం తో పాటు యోగా ప్రాణాయామం వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే అలవాట్లు పెంపొందుతాయని చెప్పారు. ఏ దేశ భవిష్యత్తు అయినా యువతపై ఆధారపడి ఉంటుందని అలాంటి యువత చెడు వ్యసనాలకు దూరంగా దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలంటే క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమని చెప్పారు. ప్రస్తుతం సిలంబం క్రీడలకు సంబంధి ంచి ఫిజికల్ ఫిట్నెస్ లో అర్హత సాధించిన రెఫరీలు, కోచ్ లు విద్యార్థులకు ఈ క్రీడలో చక్కని శిక్షణ ఇచ్చి వారిని ఉన్నత స్థాయికి తీసుకురావాలని సూచించారు. సిలంబం క్రీడ అభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిలంబం కోచ్ రాఘవేంద్ర ,వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, కార్యదర్శి మహావీర్ తో పాటు షేక్ గౌస్ బాషా, సుబ్రహ్మణ్యం ,గీత, పూజ ,రఘువీర్, సత్యనారాయణ ,అబ్దుల్ బహదూర్ ,శరణ్య, చరనీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందాల్సిన కందిపప్పు.. భారీగా బ్లాక్‌మార్కెట్..!




**(మొదటి పేజీ తరువాయి ) :** పడిపోతుందని దానిని యం.డి.యు. వెంటనే ఒకటిని నొక్కి క్లోజ్ చేస్తారని తెలిసింది. అయితే యం.డి.యు.లు ఒక నెలలో ఎక్కడో చోట నామమాత్రంగా చక్కెర ఇచ్చి కందిపప్పు స్టాక్ రాలేదని, మరో చోట ఒక్కరికి ఇద్దరికి కందిపప్పు ఇచ్చి చక్కెర రాలేదని చెబుతున్నారని కార్డుదారులు వాపోతున్నారు. డిసెంబర్ నెలలో 9వ డీలరుకు సంభధించిన 400కిలోలు, 46వ డీలరుకు సంభధించిన 360 కిలోల కందిపప్పు మొత్తం బ్లాక్‌మార్కెట్‌కు తరలించారని దాని విలువ దాదాపు రూ.70వేలకు ఉంటుందని చర్చించుకుంటున్నారు. ఇదే తరహాలో పట్టణంలో చాలమంది డీలర్లకు సంభధించిన యం.డి.యు.లు కార్డుదారులకు కందిపప్పు, చక్కెర ఇవ్వకుండానే మాయం చేస్తున్నట్లుగా తెలిసింది. అసలు స్టాక్ ఎంత తక్కువ వస్తుంది, ఎందకు సరిగా రావడం లేదని జిల్లా ఉన్నతాధికారులు స్పంధిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలకు అందాల్సిన నిత్యావసర వస్తువులు యథేచ్ఛగా బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోతున్న ఈ విషయం రెవెన్యూ కార్యాలయానికి చేరిన అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే యం.డి.యు.లు తూకం వేసి ఇచ్చే బియ్యం 10 కిలోలు బయట తూకం వేస్తే 9 ఇలోలకు తక్కువగానే ఉంటాయని వినియోగదారులు వాపోతున్నారు. రెవెన్యూ శాఖ పర్యవేక్షణ కొరవడడంతో ఇలాంటి పరిస్థితులే ఉంటాయని, ఇప్పటికైన సంభంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని పేద ప్రజలకు అందాల్సిన నిత్యావసర వస్తువులు అందేలా చూడాల్సిన భాధ్యత ఎంతైన వుంది.

## అధికార పార్టీ ఓటరుల చూపు... టిడిపి వైపు...!?

**(మొదటి పేజీ తరువాయి ) :** వైపు మళ్లింది నేడు మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో పార్టీలో భారీ చేరికలు ఏర్పాట్లపై ప్రత్యేక కథనంను పాఠకులకు అందిస్తున్నాం. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో 2024 జనవరి 1వతేదిన ఆ గ్రామంలో పెద్దఎత్తున్న వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించే విదంగా గ్రాస్తులందరు ఏకమైన్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న అదికార పార్టీ నేతలు గత మూడు రోజుల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరికలు చేరకూడదు అనే విదంగా డబ్బుతో ప్రభావితం చేసే విదంగా రాజకీయాలు కొనసాగిస్తున్నప్పటికి ప్రజలో వచ్చిన మార్పును ఎవరు మార్చలేరు అనే విదంగా రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ఇదంతా కారణం గ్రామంలో ఓ పంచాయతీ కార్యదర్శి అధికారాని దుర్వినియోగం చేసి రాజకీయ నాయకుడిగా చలమణి కావడంతో అధికార పార్టీలో ఉండే బిసి సామాజిక వర్గానికి చెందిన ఒక నాయకుడు మరో దళిత సామాజిక వర్గంలో చెత్త వాహానానికి డ్రైవర్‌గా ఉండి విదులు నిర్వహిస్తున్న ఇద్దరిపైన అధికారంను అడ్డుపెట్టుకోని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శి చేసిన పిర్యాదుతో దుమ్ము దూమారం లేచింది. అయితే అధికార పార్టీ నాయకుల మాటలు నమ్మే ప్రసక్తే లేదని దాదాపుగా 100 కుటుంబాలకు పైగా తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించేందుకు గత మూడు రోజుల నుంచి ఆ నాయకులు చేస్తున్న రాజకీయం ఆత్మకూరు మండలంలోనే ఓ పెద్ద చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి అధికార పార్టీలో నవరత్న సంక్షేమ పథకాలు అమలు చేసిన, ఓటరులను డబ్బుతో ప్రలోబ పెట్టిన తెలంగాణ రాష్ట్రానికి దీటుగా ఆంధ్ర ప్రజలో మార్పు వచ్చిందనే విదంగా చెప్పడానికి ఉదహారణంగా మారిందని రాజకీయా మేదావులో చర్చించుకోవడం విశేషంగా మారింది.

## ఎన్ని(కల)ల సంవత్సరానికి స్వాగతం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

**ఎన్నికలు రసవత్తరం :** ఒక్కటి మాత్రం నిజం ఈ ఎన్నికలు మాత్రం చాలా రసవత్తరంగా,పోటాపోటీగా జరుగనున్నాయి. అనంతరం వచ్చే ఫలితాలను బట్టి కొందరు నాయకులు మరికొన్ని పార్టీలు కనుమరుగయ్యే అవకాశాలు లేకపోలేదు. అన్ని పార్టీల కార్యకర్తలు ఎన్నికల నేపథ్యంలో ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి నేతలు. నేతలు అవసరాల కోసం,అవకాశాలను బట్టి పార్టీలు మారుతుంటారు వారి కోసం భుజాలు తడుముకుంటూ భజనలు చేస్తూ పక్క పార్టీ నేతలపై మా నాయకుడు పులి,సింహం అంటూ సోషల్ మాధ్యమాలలో అనవసర పోస్టులు పెట్టుకుంటూ సవాలు విసురుకుంటే రాజకీయం గడప దాటి ఇంటి లోపలికి వస్తుందనేది తెలుసుకోవాలి. వాడుకలో అడవి సామెత ఉంది క్రూర మృగాలు పులి పులి,సింహం సింహం ఎదురుగా తారసపడితే గాండ్రించుకుంటాయి కానీ దాడులు చేసుకోవు..! క్రూర మృగాల దాడులకు బలయ్యేది గొర్రెలు,బర్రెలు,జింకలు ఇలా చిన్న చిన్న జీవాలేననేది ప్రతి కార్యకర్త తెలుసుకోవాలి. ఏదిఏమైనా ఈ ఎన్ని(కల)ల సంవత్సరం అన్ని పార్టీలు ఆరోగ్యంగా,ప్రశాంతంగా జరగాలని కోరుకుందాం..! వార్త(తెలుగు జాతీయ దినపత్రిక) పాఠకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు..!

## ఘనంగా ఎమ్మెల్యే ఆర్థర్ జన్మదిన వేడుకలు



**నందికొట్కూరు,డిసెంబర్ 31,ప్రభాతవార్త:** నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్తానిక కార్యాలయం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లరబ్బానీ, కౌన్సిలర్లు మొల్ల జాకీర్‌హుస్సేన్, ధర్మారెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.వనజ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంభరాలు చేశారు. అనంతరం ప్రపభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్లు, అనాద ఆశ్రమంలో అన్నధాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జిలా ఎస్సీసెల్ అధ్యక్షులు ఎస్.వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బాలస్వామి, తమ్ముడపల్లి విక్టర్, రిటైర్డ్ ఎస్సై జాన్,తాటిపాటి అయ్యన్న, బాస్కర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్బావ దినోత్సవం



**కర్నూలు రూరల్,డిసెంబరు 31,ప్ర భాతవార్త :** ఎస్ఎఫ్ఐ 54వ ఆవవి ర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల పరిధిలోని ఉల్చాల గ్రామం లో ఎస్ఎఫ్ఐ కర్నూలు మండల కార్యదర్శి అంజి అధ్యక్షతన నిర్వహి ంచారు. మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర జెండావిష్కరణ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా,మాజీ నాయకుడు రాఘవేంద్రలు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యావిధానం అమలు చేసి పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు చదువును దూరం చేస్తున్నారన్నారు. నూతన విద్యావిధానంలో ఎవరు డబ్బు పెట్టగలరో వాళ్లకే చదువు అందుతుందన్నారు. ఈ విధానం ద్వారా రాష్ట్రం, దేశంలో పేద విద్యార్థులు,యువకులు నిరక్ష్యరాసులు అయ్యి దేశం వెనుకబాటు తనానికి గురవుతుందని అన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలలో మహానుభావుల చరిత్రను తీసేసి బ్రిటీష్ వాళ్లకు కొమ్ముకాసిన వాళ్ల చరిత్రను చేరుస్తున్నారన్నారు. దాంతో పాటు పాఠ్యపుస్తకాలలో శాస్త్రీయ భావ జాలాన్ని తీసేసి అశాస్త్రీయ భావజాలాలను చెప్పిస్తున్నారన్నారు. దీంతో మన దేశం అభివృద్ధి నిరోధకంగా మారుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కొరకు జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మహేష్, రాజేష్,రహీం,వేణు,డివైఎఫ్ఐ నాయకులు కిషన్,ప్రకాష్,రాము,శీను,మహేంద్ర, గోవిందు,మోహన్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**హొళగుంద,డిసెంబరు 31,ప్రభా తవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర్ స్వామిలు మాలమ ల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండా రు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ,మెట్టుమెట్టుకు దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రజలను చైతన్యపర్చాలి

**-ఆలిండియా మిల్లీ కౌన్సిల్**



**నంద్యాల, డిసెంబరు 31, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటింగులో పాల్గొనేందుకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రజలను చైతన్య పర్చాలని ఆలిండియా మిల్లీ కౌన్సిల్ సభ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆలిండియా మిల్లీ కౌన్సిల్ సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జాతీయ కార్యదర్శి హజరత్ రిఫాయి జిలాని, జాతీయ సహాయ కార్యదర్శి సులేమాన్ ఖాన్, రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముఫ్తి అబ్దుల్ ఖదేర్‌లు మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకునేలా ఓటరు గుర్తింపు కార్డు పొందేలా, ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగేలా కృషి చేయాలని సభ్యులను కోరారు. నూతన కమిటీ సభ్యులు మిల్లీ కౌన్సిల్ కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. అధ్యక్షులుగా జీఎం.గౌస్, కార్యదర్శిగా సలీమ్ పర్వేజ్‌తో పాటు నియోజకవర్గాల సహాయ కార్యదర్శులు, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కమిటీ పర్యవేక్షకులు మౌలానా అబ్దుల్ మజీద్, ముఫ్తి అబ్దుల్ రహమాన్, అత్తార్ జాహిద్ హుసేన్, ఉస్మాన్‌బాషా, ఆకుమళ్ల రహీం, అసదుల్లా, జిలాని, యూసుఫ్, సులేమాన్, డా.ఖలీల్ అహ్మద్, జీఎం.వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఆలయ ఉద్యోగి



**మహానంది, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌రెడ్డి బదిలీ అయ్యారు. బదిలీ అయిన అయనను ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం



**బనగానపల్లెరూరల్,డిసెంబర్31,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి మీద భక్తితో ఆలయ అభివృద్ధి కొరకు దాతలు రూ. 50వేలు విరాళాన్ని ఆదివారం అందజేశారు .హైదరాబాద్ నగరానికి చెందిన దాట్ల హరిప్రసాదరెడ్డి ఆయన సతీమణి లక్ష్మికల్పన మరియు కుటుంబ సభ్యులు అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతుగా రూ.50వేలు నగదు విరాళంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి విఎల్ఎన్ రామానుజన్‌కు అందజేశారు.ఈ మేరకు ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులచే అమ్మవారికి కుంకుమార్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.అనంతరం దాత కుటుంబ సభ్యులకు ఆలయం తరుపున పూలమాలలు,శాలువతో తగు విధంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిపిఐ జిల్లా పార్టీ సమావేశంలో కర్నూలు లోక్‌సభ కమిటీ ఎన్నిక




**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ఎస్‌డిపిఐ పార్టీ సమావేశంలో ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ అహమ్మద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షుడు హాఫిజ్ అతావుల్లా ఖాన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ సత్తార్ పర్యవేక్షణలో కర్నూలు లోక్‌సభ స్థానానికి బరిలోకి దిగి గెలుపే లక్ష్యంగా కృషిచేసేందుకు కర్నూలు లోకసభ కమిటీని ఎన్నుకున్నారు. లోక్ సభ కమిటీ కన్వీనర్‌గా షెక్ ఖలీల్ అహమ్మద్ (కర్నూలు),జాయింట్ కన్వీనర్‌గా ఖాదర్‌బాషా (ఎమ్మిగనూరు) 7 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పార్టీ రా ష్ట్ర అధ్యక్షులు హాఫిజ్ అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ త్వరలో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషిచేసేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో కర్నూలు లోక్ సభ పరిధిలోని అన్ని శాసన సభ నియోజకవర్గాల కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## అర్ధనగ్నంగా మున్సిపల్ కార్మీకులు నిరసన




**నందికొట్కూరు,డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతు మున్సిపల్ కార్మీకులు చేస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. స్తానిక కార్యాలయం నుండి పటేల్ సెంటర్ వరకు సిఐటియు అర్ధనగ్నంగా ర్యాలీ చేసి ధర్నా నిర్వహిం చారు. అనంతరం నాయకులు మాట్లాడు తు ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాత్రమే పరిష్కారించాలని కోరుతున్నామని, కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి విధులలో పాల్గొన్నామని, వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే కనీస వేతనంతో పాటు అన్ని సమస్యలు పరిష్కారిస్తానని హామీ ఇచ్చిన జగన్‌మోహాన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను పక్కన పెట్టి కార్మీకులకు అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. ఎన్ని అడ్డంకులు కల్పించిన సమస్యలను పరిష్కారిస్తేనే విధులకు హాజరవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాస్కరెడ్డి, కార్మీకులు బాస్కర్, రామక్రిష్ణ పాల్గొన్నారు,

## సొంతింటి కల నెరవేరుస్తామని హామీని విస్మరించిన వైసిపిని ఇంటికి పంపుదాం..



**ఆదోని రూరల్,డిసెంబరు 31,ప్రభాతవార్త**
సొంతింటి కల నెరవేరుస్తామని హామీని విస్మరించిన వైసిపిని ఇంటికి పంపుదామని జనసేన మండల అధ్యక్షులు యం తాహెర్‌వలి,నాయకులు పులిరాజులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బసాపురం గ్రామంలో జనసేన బృందం జనసేన-టిడిపి పొత్తును ఆశీర్వదించండి అనే కార్యక్రమంలో భాగంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో తాగునీరు,మురికి కాలువలు,వీధిదీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు జనసేన బృందానికి చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ నాలుగు వరుసల ఇటుకలు మాత్రమే కట్టడాలు జరిగాయన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చామని గొప్పలు చెబుతున్న వైసిపి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గడప గడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాత్రం 99శాతం వరకు నవరత్నాలు అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్నారన్నారు. మరి జగనన్న కాలనీల పరిస్థితి ఏమిటో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బసాపురం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఇచ్చిన స్థలాల్లోనే జగనన్న కాలనీ పేరు పెట్టి అప్పుడు రెండున్నర సెంట్ల స్థలాన్ని ఇస్తే ఇప్పుడు మాత్రం ఒకటిన్నర స్థలం మాత్రమే ఇచ్చి లబ్దిదారులు పెరిగితే స్థలం తగ్గించి ఇచ్చిందన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు,నాయకులు ఇల్లు ఇలానే నాసిరకంగా నిర్మించుకుంటున్నారా..? పేదల ఇల్లు అంటే ప్రభుత్వాలకు పాలకులకు అంత అలుసు ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వానికి, పాలకులకు నిజంగా చిత్తశుద్ది ఉంటే ఈ 3నెలల కాలంలో సొంతింటి కలలు నెరవేర్చి ఎన్నికల ప్రచారాలకు రావాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టిడిపి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంతేష్,అయ్యప్ప,ప్రకాష్,మల్లికార్జున ,రమేష్,విగ్నేష్,శ్రీనివాసన్,వీరేష్,తిమ్మప్ప, ఈరన్న,గంగాధర్,రఘువీరా,ఉరుకుందు,రాజు, తాయప్ప,లక్ష్మన్న,నాగరాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఆడుతూ అంగన్‌వాడిల నిరసన



**మంత్రాలయం,డిసెంబర్ 31,ప్రభా తవార్త:** మండల కేంద్రమైన మంత్రా లయంలో ఆదివారం ఆంగన్‌వాడి కార్యకర్తలు కబడ్డీ ఆడుతూ వినూత్న నిరసన తెలియజేశారు.ఈ సంద ర్భంగా ఆంగన్‌వాడి వర్కర్ స్ అండ్ హెల్పర్ స్ యూనియన్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు విశాలాక్షి,భీమేశ్వరిలు మాటా ్లడుతూ ఆడుదాం ఆంధ్రాక్రీడల్లో నిమగ్నమైన ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా కబడ్డీ ఆడి నిరసన వ్యక్తం చేశామన్నారు.ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.20 రోజులుగా సమ్మెచేస్తున్నా ముఖ్యమంత్రి స్పందించకపోవడం బాధాకరమన్నారు.అంగన్‌వాడిలు సమ్మెచేస్తుంటే ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం విచారకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడిలు లావణ్య,ప్రమీల,జానకి,ఫాతిమా,రంగమ్మ,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో నిరసన తెలిపిన అంగన్వాడీలు



**నందికొట్కూరు,డిసెంబర్ 31,ప్రభా తవార్త:** సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు గత 20 రోజులుగా చేస్తు న్న సమ్మెలో భాగంగా ఆదివారం స్తానిక ఐ.సి.డి.యస్.కార్యాలయం వద్ద ఆట పాటలతో ఆడి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా అంగన్వాడీ వర్కర్స్ మరి యు హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రెచ్చగొట్టే ధోరణిని అవలంభిస్తున్నదని, మంత్రులు, అధికారులు నామమాత్రపు చర్చలు జరిపి కాలయాపన చేస్తున్నారని వారు తెలిపారు. నాలుగు ఏళ్ళుగా అంగన్వాడీలు చేస్తున్న పనికి కనీసం వేతనం రూ.26వేలు, గ్రాట్యూటి, భీమా సౌకర్యం కల్పించాలని శాంతియుతంగా కోరుతున్న ప్రభు త్వం పట్టించుకోవడంలేదని, అన్ని సమస్యలు పరిష్కారిం చేంత వరకు ఉద్యమం విరమిం చేదిలేదని సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని వారు తెలిపారు. అంగన్వాడీలకు ఐఎఫ్‌టియు నాయకులు మద్దతు తెలిపారు. యూనియన్ నాయకులు పి.మధార్‌బీ, ఉమాదేవి, రాజేశ్వరీ, అనురాధ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల సమస్యలను పరిష్కరించేంతవరకు ఉద్యమం ఆగదు - అంగన్వాడీలు హెచ్చరిక




**పగిడ్యాల, డిశంబరు 31,ప్రభాతవార్త :** అంగన్వాడివర్కర్స్ అండ్ హెల్పర్స్‌ల సమస్యలను పరిష్కరించేంతవరకు ఉద్యమం ఆగదనీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాల్లు ప్రభావతమ్మ, సునీత, పద్మావ తి హెచ్చరించారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగ ్న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకుడిహోదాలో ఎన్నిక సందర్భంగా సిఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మీసమస్యలను పరిష్కరించడంతో పాటు తెలంగాణలో అంగన్వాడిలకు ఇచ్చిన వేతనం కన్నా వెయ్యిరూపాయలు ఎక్కువ ఇస్తాననీ చెప్పారనీ, ఇంతవరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయారన్నారు. గొంతెమ్మ కోర్కెలు తీర్చమనీ అడగటంలేదనీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రతకల్పించాలనీ, నెలకు రూ. 26000లు వేతనం ఇవ్వాలనీ, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలనీ, అంగన్వాడీ కేంద్రాలలో మౌళిక
వసతులు కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించాలనీ 20రోజుల నుండి నిరవదికసెమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంశోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలనీ లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాల్లు, కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఆర్థిక సాయం



**కౌతాళంరూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త;** మండలం లోని ఎరిగేరి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ పార్టీ ఎస్సీ సెల్ కార్యకర్త ఈరన్నని గ్రామ టీడీపీ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ నాయకులు బోయ బసవరాజు, గిడ్డయ్య, సి.హెచ్.రమేష్, గడిగే రమేష్ తదితరులు ఈరన్నకు గ్రామ కమిటీ తరపున రూ.20 వేలు ఆర్థిక సాయంఅందజేశారు. పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో టీడీపీ నాయకులు అంజి, వెంకన్న, గోవిందు, హరి, అల్లప్ప, మార్క్, నరసప్ప, ఉరుకుందప్ప, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై స్పందించిన పాలక వర్గం



**ఆత్మకూరు డిసెంబర్31,ప్రభాతవార్త:** పట్టణ పరిసరా ప్రాంతాలను ప్రజా ఆర్యో జాగ్రత్తలను కాపాడుతూ నిత్యం ప్రజల కోసమే తమ జీవితాని ఉద్యోగ రూపంలో సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలపై కౌన్సిల్ పాలక వర్గం ఎట్టకేలకు స్పందించిందని చెప్పవచ్చు. గత ఆరు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు సిఐటియు ఆధ్వర ్యంలో కొనసాగిస్తున్న సమ్మెకు మద్దతు ఇస్తూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న కార్మికులకు అన్ని విదాలుగా ఆదుకునే విదంగా ముందుంటామని ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీదు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని గౌడు సెంటరులో మున్సిపల్ కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు రణదీర్, రామ్‌నాయక్, రజాక్ లతో కలసి ఎంఏ రషీదు సంప్రదింపులు జరిపారు. తమకు రావాల్సిన పిఎఫ్, పనికి తగ్గ వేతనం చెల్లించాలని చేస్తున్న సమ్మెను ప్రభుత్వం స్పందించేంత వరకు తమ ఉద్యమం కొనసాగుతునే ఉంటుందని వివరించారు. నూతన సంవత్సర వేడుకలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ కార్మికులు సహకరించాలని చెప్పిన మా సమస్యలు పరిష్కరించేంత వరకు విధులకు హాజరుకామని చెప్పారు. వీరి వెంటా మున్సిపల్ కార్మికుల నాయకులు నాగన్న, ప్రసాద్, జోషప్, దానమయ్య, గొడుగురాజు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యస్‌టియు వజ్రోత్సవ సభలను విజయ వంతము చేయండి



**కోవెలకుంట్ల,డిశంబరు 31,ప్రభాతవార్త :** ఈ నెల 12, 13 తేదిలో జరుగనున్న యస్‌టియు వజ్రోత్సవ సభలను విజయవంతము చేయాలిని యస్‌టియు నాయకుడు గంగుల వరప్రసాదరెడ్డి పిలుపు నిచ్చారు. అదివారము కోవెలకుంట్ల ప్రభుత్వం పాఠశాలలో సంఘం సీనియర్ నాయకులు వై.వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సమావేషము నిర్వహించారు. అవుకు, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల, సంజా మల, బనగానపల్లె మండలా ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈసందర్భముగా రాష్ట్ర సహాయ అద్యక్షులు చంద్రశేఖర రాష్ట్ర ఉపాద్యక్షులు ఇవిగోపాలకృష్ణ మాజీ అదనపు కార్యదర్శి .జివియస్ ప్రసాదరెడ్డిలు మాట్లాడుతూ యస్‌టియు సంఘం దేశ స్వాతంత్రానిక పూర్వము ఉద్భవించి నాటినుండి నేటి వరకు ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతమునకు కృషి చేస్తున్న యస్‌టియు సంఘం 75 సంవత్సరాల వజ్రోత్సవాలు జనవిర 12,13 తేదిలో కర్నూల్లో ఎగ్జిబిషన ప్రాంగణములో జరుగునున్నాయని చెప్పారు.ప వాటిని జయ్యకరపదము చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. యం.అజాంబేగం, డి.మౌళాలి మాట్లాడుతూ నిరంతరము ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటమే కాక వజ్రోత్సవ సందర్భముగా నిర్వహించనున్న సామాజిక కార్యక్రమాలు రక్తదానము లక్షమొక్కలు నాటడము సంక్రింతి ముగ్గుల పోటీలల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యపకుఉలు రామలింగారెడ్డి, రవీంద్రారెడ్డి,ఆదిశేషగిరిరావు,జివిజనారాయణరెడ్డి కెవెంకటేశ్వరరెడ్డి టి.శ్రీనివాసులు,రామకృష్ణరెడ్డి బివి.సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి నరసింహరాజు, ఓబులేసు, అర్.ప్రసాదమూర్తి, గిరీష్,మనోహరు,షరీప్, నాగేశుడు,డివివి బాస్కర్‌రెడ్డి, శంఖరయ్య,నాయక్, ఎయల్ గుర్రప్ప, సర్దార్,భాష, మరియు ఉపాద్యాయినీ,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## నిరవదికంగా కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



**కోడుమూరు,డిసెంబర్ 31, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవ దికంగా చేస్తున్న సమ్మె ఆదివారంతో 20వ రోజుకి చేరింది.గత ఎన్నికల్లో ముఖ్య మంత్రిఅంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి నేడు అధికారంలో రాగానే మాట తప్పాడని అంగన్‌వాడీలు ఆగ్రహం వ ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వం అంగన్‌వాడీలపై అనుసరిస్తున్న మొండివైఖరిపై కోడుమూరు మండలంలోని అంగన్‌వాడీలు,హెల్పర్లు ఆందోళనకు ముందుకువచ్చారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చే వరకు ఈ ఆందోళనను మిరమించేది లేదని ఆందోళనకారులు తెగేసి చెబుతున్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరింతే వరకు ఈ ఆందోళనను కొనసాగిస్తామని అంగన్ వాడీలు ఏ మా త్రం తగ్గడం లేదు. ఇందులో భాగమే అంగన్‌వాడీలు రోజుకో విధంగా విన్నూ త్న పద్ధతులతో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆదివారం ఈ ఆందోళనల్లో అంగన్‌వాడీలు వేపాకు చేత్తోపట్టుకొని అమ్మవారిగా అవతారమెత్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మొండి వైఖరి విడిచి పెట్టి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గఫార్‌మియ్యా,వీరన్న,అంగన్‌వాడీల యూనియన్ నాయకులు విజయభారతి,సూలమ్మ,అరుణ,ఫాతిమ్మ,హైమావతి,భాగ్యమ్మ,రిజియా పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



**మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 31,ప్రభాతవార్త:** మంత్రాలయం మండ లం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధి లోని మాధవరం తాండ గ్రామంలో కర్ణా టక మద్యం,నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు ఆదివారం విలేకరులకు తెలిపారు .వివరాల ఎం.తాండ గ్రామానికి చెందిన సుగాలి సూర్యానా యక్,హనుమంతు నాయక్,శివాజి నాయక్ అనే ముగ్గురు వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా 29 కింగ్ ఫిషర్ బాటిల్ స్,మ్యాన్షన్ హౌస్ 17 బాటిల్ స్,ఒరిజినల్ ఛాయిస్ ఆరు పాకెట్లు,నాటుసారా 5 లీ.ను వారి దుకాణాలలో విక్రయిస్తుండగా తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నా మన్నారు.వీటితో పాటు పొలాల్లో ఉన్న నాటుసారా బట్టీలను ధ్వంసంచేసి సుమారు 1000 లీ.బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు.వారిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.వీరివెంట ఏఎస్ఐ బందేనవాజ్,సిబ్బంది సోమశేఖర్, వీరాంజి,వీరాంజినేయులు తదితరులు ఉన్నారు.

## వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా బిగాల వెంకటసుబయ్య



**కొలిమిగుండ్ల,డిసెంబర్31,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శిగా కొలిమి గుండ్లకు చెందిన బిగాల వెంకటసుబ్బయ్య ఎంపిక య్యారు.దీంతో ఆదివారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బిగాల వెంకటసుబయ్యను ఘనంగా సన్మా నించారు.వైఎస్సార్‌సీపీ నాయకులు మీర్జాపురం బాల ఉసేని నాయుడు,పోరెడ్డి మధుసూదన్‌రెడ్డి,పోరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు బిగాల వెంకటసుబ్బయ్యను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిగాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తన పై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి,బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి,ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కొలిమిగుండ్ల మండలంలో వైఎస్సార్‌సీపీ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. రాజు,బాలయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




**ఆదోనిలీగల్, డిసెంబర్31, ప్రభాతవార్త;** నిబంధనలు పాటించని ఆదోని పట్టణంలోని నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ఓ జిల్లా నాయకులు ఖాదర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నారాయణ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా చూస్తున్న నారాయణ పాఠశాలపై అధిఆరులు చర్యలు తీసుకోవాలని, ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తూ అకాడమిక్ పూర్తిగాక ముందే అడ్మిషన్లు క్యాంపింగ్ చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసగిస్తూ అనేక రకాలుగా దందాలకు పాల్పడుతున్న నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. అధిఆరులకు కళ్లు కట్టినట్టుగా ర్యాంకుల కోసంవిద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తుంటే విద్యాశాఖ అధిఆరులు మాత్రం ఆఫీసులకే పరిమితం అయ్యారన్నారు. వెంటనే విచారణ చేపట్టి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్, నవీన్, హరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో కాలు కోల్పోయిన బాధితుడికి ఆర్థిక సహాయం



**కొలిమిగుండ్ల,డిసెంబర్31,ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె గ్రామానికి చెందిన వడ్డె పెద్దిరాజుకు టీడీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆర్ ్థిక సహాయం అందజేశారు.ఆదివారం కొలిమిగుండ్లలోని పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ కారా ్యలయంలో బాధితుడు వడ్డె పెద్దిరాజుకు రూ.15వేలు ఆర్ ్థిక సహాయం అందించి ప్లాస్టిక్ కాలు అమర్చడానికి అయ్యే ఖర్చును సైతం భరిస్తానని పోతిరెడ్డి వెంకసుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో బాధితుడిని అన్ని విధాలా ఆదుకుంటామని కుటుంబానికి అండగా ఉంటామని వెంకటసుబ్బారెడ్డి వెల్లడించారు.తిరుపతి టీటీడీ ఆసుపత్రి నుండి ప్లాస్టిక్ కాలు తెప్పించడానికి ప్రయత్నిస్తున్నామని అది విఫలమైతే జైపూర్ నుండి ప్లాస్టిక్ కాలు తెప్పించి అమర్చనున్నట్లు వెంకటసుబ్బారెడ్డి వెల్లడించారు.

## కసాయి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం..!




**ఆలూరు,డిసెంబరు 31,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ మహిళల పోరాటాలపై పోలీసు దాడులు,అరెస్టులు చేయిస్తున్న కసాయి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ తాలుక కార్యదర్శి జయశ్రీలు అన్నారు. ఆదివారం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని 20వరోజు సమ్మెలో భాగంగా ఆలూరులో సమ్మె శిబిరం ఆవరణలో అంగన్‌వాడీలు కబడ్డీ ఆట ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు,పెన్షన్ 50శాతం ఇవ్వాలని,మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలో మార్పు చేయాలని,వర్కర్లకు,హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని,ప్రభుత్వం సరఫరా చేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణలో ఉండే వస్తువులు నాణ్యతమైనవి పంపించి లబ్దిదారులకు న్యాయం చేయాలని, వంటగ్యాసు,కూరగాయలు ఇతర అనేక ఖర్చులు తమ జీతం నుండే పెడుతున్నారని తమకు ప్రభుత్వమే వంటగ్యాస్ సరఫరా చేయాలని,ఫేస్ యాప్ రద్దు చేసి అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా పెట్టాలని,తమకు రావాల్సిన టిఏ,డిఏ బిల్లులు చెల్లించాలని,ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని,ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణ,డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్,అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి,బాలరంగమ్మ,లక్ష్మీ,సరస్వతి,సుజాత,ప్రభావతి,పుష్పావతి,వెంకటలక్ష్మి,ఆలూరు ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైసిపి నాయకుడు మల్లికార్జునరెడ్డి తల్లి మృతి



**దేవనకొండ,డిసెంబరు 31,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుంకనూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మల్లికార్జునరెడ్డి తల్లి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,జడ్పిటిసి రామకృష్ణ వారి కుటుంబాన్ని పరామ ర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. పరామ ర్శించిన వారిలో వైసిపి నాయకులు వెంకటాపురం రామాంజనేయులు, కరివేముల వీరేష్,కోటకొండ లక్ష్మన్న స్వామి,మహాలింగడు, తిప్పన్న,పరమేష్, రాజు,కోదండలు ఉన్నారు.

# ఇది చేతకాని దద్దమ్మ ప్రభుత్వం

- 20 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్షలు చేస్తున్నా దరిదాపుల్లోకిరాని స్థానిక ఎమ్మెల్యే
- సమస్యలను హైకమాండ్‌కు వివరించలేని నిర్భాగ్యమైన ఎమ్మెల్యే
- ఇటువంటి ఎమ్మెల్యే మనకు ఉండడం దురదృష్టకరం - ఇరిగెల



**చాగలమర్రి, డిసెంబర్31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేతకాని దద్దమ్మ ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ తాలుకా ఇన్‌చార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం చాగలమర్రిలోని అడ్డవాగు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపడుతున్న ఏఐటీయుసీ, సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనకు ఆయన మద్దతు పలికారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం ఇంవతరకు ఎలాంటి హామీ ఇవ్వలేదా అని అడిగారు. అనంతరం దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ 20 రోజులుగా అంగన్‌వాడీ కార్యర్తలు, మున్సిపాలిటీ కార్మికులు నిరసనలు, దీక్షలు చేస్తున్నా కూడా దున్నపోతు మీద వర్షం పడినట్లేనన్నారు. ఇటువంటి చేతకాని దద్దమ్మ ప్రభుత్వాన్ని త్వరలోనే ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చంటి పిల్లలకు కన్న తల్లుల్లాగా ఆదరిస్తూ వారి తల్లిదండ్రులు పిల్లలను వారి వద్ద విడిచి వెళ్లిపోతే వారి ఆలనాపాలనా చూసుకునేవారన్నారు. అటువంటి వారు దీక్ష చేస్తున్న కనీసం స్పందిచకపోవడం స్థానిక ఎమ్మెల్యే అయినా దీక్ష శిబిరానికి వెళ్లి వారి సమస్యలను కనుక్కొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్దామన్న జ్ఞానం కూడా లేకుండాపోయిందన్నారు. తాలుకాలో ఇటువంటి నిర్భాగ్యమైన ఎమ్మెల్యేను ఎన్నుకున్నందుకు ప్రజలు తలదించుకోవాల్సి వస్తుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపాలిటీ కార్మికులు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి సమస్యలను పరిష్కరించేంతవరకు ప్రభుత్వంపై పోరాడాలన్నారు. వారికి జనసేన, తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా నాయకులు, కార్యకర్తలు ఎక్కడిక్కడే మద్దతు తెలుపుతామన్నారు. త్వరలోనే టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రాబోతుందని అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలను అధినేతలు పర్కిరిస్తారన్నారు. కాబట్టి అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపాలిటి కార్మికులు ఏకమై తమకు మద్దతు పలికి వైసీపీని గద్దె దించేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాలుకా నాయకులు ఇరిగెల నారాయణరెడ్డి, ఇరిగెల విశ్వనాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జున్ను ప్రసాదరెడ్డి, మండల జనసేన నాయకుడు అచ్చెమ్మగారి సుబ్బయ య్య, ఉప్పు మాబాషా, జయసూర్య, రామకృష్ణ, బొరుగుల దస్తగిరి, మాజీ ఎంపిటిసి నర్సి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ఏఐటీ యుసీ నాయకురాళ్లు చంద్రకళ, హసీనా, వహీదా, ఇందుమతి, సుజాత, రహమాత్, సీఐటీయు నాయకురాళ్లు సంజమ్మ, రజిని, నాగమణి, రామసుబ్బమ్మ, పద్మావతి, హెల్పర్ అసోసియేషన్ నాయకురాళ్లు గుర్రమ్మ, గౌరి, మేరీ జ్యోతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠానికి వెండి కవచం విరాళం



**మంత్రాలయం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కర్ణాటక భక్తుడు ఓ వెండి కవచాన్ని ఆదివారం విరాళంగా ఇచ్చాడు. వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం మైసూరు పట్టణానికి చెందిన గుండాచార్ అనే భక్తుడు వెండి కవచాన్ని విరాళంగా అందజేశారు. వీరిని పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు పరిమళ ప్రసాదం, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## మాజీ ఎంపీటీసీకి తల్లి వియోగం

- పరామర్శించిన పాలకుర్తి శ్రీనివాసరెడ్డి



**కౌతాళంరూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త;** మండలంలోని కాత్రి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు బంగారప్ప తల్లి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి గ్రామానికి చేరుకుని బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పదేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, కురుగోడు, కాత్రికి మాజీ సర్పంచ్ చంద్ర, ఈడిగ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో బీజేపీ జెండాను ఎగురవేద్దాం



**చాగలమర్రి, డిసెంబర్31, ప్రభాతవార్త:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగురవేద్దామని ఆళ్లగడ్డ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని పెద్దబోధనం గ్రామంలో చర్చి ప్రార్థనలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ఆగడాలను అరికట్టేందుకు అన్ని పార్టీలు ఏకమై గద్దె దించాలని పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల పొత్తులో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీలో నిలబడి జెండాను ఎగురవేస్తామన్నారు. ఇప్పటికే మూడు పార్టీల పొత్తు ఖరారైందని అందులో భాగంగా బీజేపీకి 10 నుండి 12సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు మద్దతు పలికి వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా కొందరు టీడీపీ నాయకులు కూడా త్యాగాలకు సిద్ధం కావాలని కోరడం జరిగిందని అందులో భాగంగానే ఆళ్లగడ్డ బీజేపీపికి కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం పెద్దబోధనం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీఎస్ఐ చర్చిని ఆయన పరిశీలించి నిర్మాణం కోసం తన వంతు సహకారం కింద రూ.50వేలు అందించడం జరిగింది. ఇంకా ఏమైనా అవసరమున్నా తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. భూమా కిషోర్ రెడ్డి కుటుంబం కోసం ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వారి కుటుంబం ఆశీర్వదించబడాలని చర్చి ఫాదర్ రేవరెండ్ సంపత్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగం భరత్‌కుమార్‌రెడ్డి, చాగలమర్రి మండల బీజేపీ నాయకులు రామనాథరెడ్డి, హరిచంద్రారెడ్డి, అట్ల నందీశ్వరరెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, కాటసాని వెంకటేశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి, విక్రమ్‌సి ంహారెడ్డి, లక్ష్మినారాయణ, చర్చి పెద్దలు ధోని దానం, ధోని శాంతయ్య, ఎంద్రపల్లి జ్ఞాన సుందరం, పల్లె ఏసేబు, పుల్లయ్య, వినోద్, దావీదు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ శిల్పా నీవు మీ ప్రతాపము ఎవరి తెలియంది కాదులే..!

- నన్ను టచ్ చేసిచూడు - లాయరు తులశిరెడ్డి



**నంద్యాల, డిశంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి :** అయ్యా సీనియర్ శిల్పా నీ ప్రతాపము ఎవరికి తెలియంది కాదలే నీవు ఎక్కడ ఏమి చేశావో నాకు బాగా ఎరుకలే అని తెలుగు దేశం నాయకులు సీనియర్ న్యాయవాది తులశిరెడ్డి అన్నారు. అదివారము తెలుగు దేశం పార్టి కార్యాలయంలో యంయండి ఫరూక్ అద్యక్షతన విలేకర్ల సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా నంద్యాల తెలుగు దేశం పార్టి జిల్లా అద క్షులు మల్లెల రాజశేఖరు మాట్లాడుతూ మీరు బస్సు యాత్రము ఎందుకు చేశారో మీకు అర్థము కావడము లేదని అరోపించారు. మీరు ఒక సీరియస్ నాయకుడి హుందాగా మాట్లాడాలని కాని ఇలా ఉత్తర ప్రగల్బాలు పలుకకూడదన్నారు. ముఖ్యంగా మీకు తెలుగు దేశ పార్టి ఏమి చేసిందో అసలు మీరు ముందుగా ఏ గొడుకు కింద నుండి వచ్చారో నీకు తెలియదా అంటు వ్యంగ్యా స్త్రాలు పలికారు. లాయరు తులవిరెడ్డి మాట్లాడుతు అమ్మపుట్టి నిల్లు మేనమామకు ఎరుక అనే విదగముగా నీ గురించి నాకు తెలియాదా, నీవు ఎక్కడ ఫ్యాక్షన్ చేశావయ్యా, భూమా నాగిరెడ్డి ప్రచారము చేస్తుంటే వీదుల వెంట నీవు తిరుగ లేదా? అలాగే కర్నూల్లో జరిగిన విషయాలు ఎవరికి తెలివాఅంటు ప్రశ్నించారు. మీ దగ్గర ఉంటే ఒక మాటా లేకుండా మరొక మాట మాట్లాడుతారా. మీ గురించి నాకు మొత్తం తెలుసు అన్నారు. నాయకుడుగా మెలగాల్సిన వ్యక్తి హుందాగా ఉండాల న్నారు. మీరు చేస్తున్న అవినీతి బాగోతాలు ఎవరికి తెలియ నివి కావు. మీరు అలాగే మాట్లాడితే మరో భూమా నాగిరెడ్డి అవతారము ఎత్త వలసి వస్తుందని హితవు పలికారు. మీరు ఎదో అంటున్నారు. ఒక్కసారి మీరు నన్ను టచ్ చేసి చూడండి మీరు ఎక్కడ ఉంటారో చూస్తారు. మీరు కొడుకు కోసం అన్నదము మ్రలాఉన్న ముస్లీం, హిందులకు వివాదము పెట్టే అలోచనలు చేస్తున్నారని అరోపించారు. అట మొదలు అయింది, ఇండియా పాకిస్థాన్ మ్యాచ్‌లా అంటు రెచ్చగొట్టే మాటలు మాట్లాడటము సరికాదన్నారు. ఇక్కడ టిడిపి అభ్యర్థి ఫరూ క్‌ను గెలిపిస్తామని చెప్పారు. నీవు శకుని పాత్ర పోషిస్తున్నావని అరోపించారు. నీవు గుంట నక్కలా వ్యవహరిస్తున్నావని అరోపించారు. మున్సుపాల్టి నా గుండె అంటున్నావు అందులో నెలకు కోటి రూపాయలు లాక్కుంటున్నావని అరోపించారు. ఫ్యాక్షన్ కొండసుంకేసలో చేశారా? మమ్ములను టచ్ చెయ్య మరో భూమానాగిరెడ్డిని చూస్తావా? జాగ్రతా బిడ్డా? ఫరూక్ గెలిచిన వెంటనే మూటముల్లె సర్దుకు పోతావు, నంద్యాలలో మత కలహాలు పెట్టింది నీవు, ముస్లీం, హరిజనుల మీద రైడీ కేసులు పెట్టించావని అరోపించారు. ఇండియా పాకిస్తాన్ అంటు విబేదాలు పెట్టుతున్నావు. యంయండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల మున్సుపాల్టిని 20సంవత్సరాలుగా మీ అదీనము పెట్టుకుని కోట్లు దోచుకుంటున్నారని అరోపించారు. అలాగే మార్కెట్ యాడులో మీ అదీనములో ఉన్న రూములకు బాడు గ ఎంత చెల్లిస్తున్నారు మిగతా ఏరియాలో ఎంత బాడుగలు ఉన్నాయో ఎవరికి తెలియదా? మేము వస్తే అన్నింటికి మీరు తగిన మూల్యము చెల్లించుకుంటారని అరోపించారు.

## నేషనల్ యోగా ఛాంపియన్‌షిప్‌లో మదనంతపురం విద్యార్థి ప్రతిభ



**కొలిమిగుండ్ల, డిసెంబర్31, ప్రభాతవార్త:** పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తాలో జరిగిన నేషనల్ యోగా ఛాంపియన్‌షిప్ అంతర్జాతీయస్థాయి పోటీల్లో కొలిమిగుండ్ల మండలం మదనంతపురం గ్రామానికి చెందిన విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డును సొంతం చేసుకున్నారు. అనంతపురం జిల్లా లేపాక్షి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న జోగి మహేంద్ర తల్లిదండ్రుల ప్రోత్సాహంతో యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాణిస్తున్నారు. ఇప్పటికే అనేక జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జోగి మహేంద్ర తాజాగా అంతర్జాతీయస్థాయి అవార్డును సొంతం చేసుకున్నారు. ఈనెల 27వ తేదిన కలకత్తాలో జరిగిన 42వ నేషనల్ యోగా ఛాంపియన్‌షిప్ అంతర్జాతీయ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమసస్థాయి అవార్డును సొంతం చేసుకున్నారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జోగి మహేంద్రను ప్రత్యేకంగా అభినందించగా స్వగ్రామమైన మదనంతపురంలో తల్లిదండ్రులు చెక్క మల్లేష్, చెక్క దేవి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జోగి మహేంద్ర మరిన్ని పతకాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## మెడికల్స్ అండ్ సర్జికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్‌బంకు కూడలి వద్ద శ్రీ కాత్యాయిని మెడికల్స్ మరియు సర్జికల్స్ షాప్‌ను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధిని ఏర్పాటుచేసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే బనగానపల్లె పట్టణం రోజు రోజుకు దినదినాభివృద్ధి చెందుతుందని పట్టణంలోని అనేక వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేస్తుండడంతో దూరప్రాంతాల్లోని నగరాలకు వెళ్లవలసి అవసరం లేకుండా తగ్గుతుందని ఆయన తెలిపారు. మెడికల్‌స్టోర్స్ యజమాన్యం ప్రజలకు అందుబాటు ధరల్లో మందులను అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 20వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె



**ఆదోనిలీగల్, డిసెంబర్31, ప్రభాతవార్త;** గత 20 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశానికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, సీఐటీయూ నాయకులు మహానందరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వీరేష , విజయ్, కాంగ్రెస్ నాయకులు లోకేష్, అంగన్‌వాడీ నాయకురాళ్లు రేణుక, పద్మ, మీనాకుమారి, సోమక్క, సరోజ, గీత, వీరమ్మ, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఐవైఎం చేపట్టిన ఉద్యమం అభినందనీయం - సీఐ తిమ్మారెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్31, ప్రభాతవార్త:** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఐడియల్ యూత్ మూమెంట్(ఐవైఎం) పది రోజుల పాటు చేపట్టిన ఉద్యమం అభినందనీయమని బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి అన్నారు. ఆదివారం ఐవైఎం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమ పోస్టర్ల స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ తిమ్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత పెడదోవ పట్టకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇటువంటి జాగృతి కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐవైఎం బనగానపల్లె పట్టణ అధ్యక్షులు నబీరసూల్ మాట్లాడుతూ మరలి రాదు ఈ జీవితం అనే నినాదంతో జనవరి 7వ తేది వరకు రా ష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం రాష్ట్ర కార్యదర్శి షహనూర్ బాషా, పట్టణ కార్యదర్శి వలీ, షాషా, హుస్సేన్, మునీర్, మహబూబ్ హుస్సేన్, సమీర్ హుస్సేన్, హామీద్, మహబూబ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం



**ఆస్పరి, డిసెంబరు 31, ప్రభాతవార్త :** ఎస్‌ఎఫ్‌ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన ఆస్పరిలోని జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మాజీ డివైఎఫ్ఐ నాయకులు బాలకృష్ణ, ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి రవిలు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్ఐ 1970లో డిసెంబరు 30,31వ తేదీల్లో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు. ఆనాటి నుండి నేటివరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు భూమా కిశోర్‌రెడ్డి మద్దతు



**ఆళ్లగడ్డ, డిసెంబరు 31, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం వద్ద తమ సమస్యల పరిష్కారం కోసం పారిశుద్ధ్య కార్మికులు గత కొన్ని రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివారం ఆళ్లగడ్డ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ భూమా కిశోర్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఆయన దీక్ష శిబిరం వద్దకు చేరుకొని కార్మికుల సమస్యలు తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ఈ ఇంత చిన్న ఉద్యోగస్థులకు కూడ నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సబబుకాదని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనరు రమేష్‌బాబుతో మాట్లాడి కార్మిక సమస్యలు పరిష్కరించేవిధంగా చొరవచూపాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య, కార్మికులు సాల్మాన , ఆంజనేయులు, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజుకు చేరుకున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె



**ఆదోనిలీగల్, డిసెంబర్31, ప్రభాతవార్త;** మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్‌లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.రామాంజనేయులు, పి.ఈరన్న, పట్టణ అధ్యక్షులు తిప్పన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు ఐదో రోజు కూడా స్థానిక పంప్‌హౌస్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు వారి సర్వీసును పరిగణలోకి తీసుకొని పర్మినెంట్ చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు యూనిఫాంలు ఇవ్వాలని, కార్మికులకు 101 పద్ధతి కింద వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సీఐటీయూ నాయకులు కర్రెప్ప, సోమన్న, అహ్మద్, మూర్తి, ఈరన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైసీపీ మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లె, డిసెంబర్31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు జిల్లా వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఎన్నికైన షేక్ హుస్సేన్‌వలి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు వైసీపీ జిల్లా మైనార్టీసెల్ కార్యదర్శిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. అలాగే 2024 ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయడమే కాకుండా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని గెలిపించుకోవడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుకు పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు బెలుం బాషా బాబు, కలాం, జాకీర్, రోబో, కరీముల్లా, ఫోటోస్టూడియో ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం సభ్యులు శాలువకప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండడంతోపాటు వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని అలాగే నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు బాబయ్య, అధ్యక్షులు కుమ్మరి సురేష్, ప్రధాన కార్యదర్శి శివరామ్, కార్యదర్శులు నాగరాజు, రవి, లక్ష్మన్న, గోవిందిన్నె సుబ్బయ్య, వెంకటాపురం శివయ్య, సభ్యులు కొత్తపేట రామసుబ్బయ్య, రఘురాముడు, శ్రీరాములు, మద్దిలేటి, నందవరం సుధాకర్, కొత్తపేట పెద్ద తిమ్మరాజు, నాగేంద్ర, నాగమయ్య, వేములపాడు భాస్కర్, కొత్తపేట వెంకటేశ్వర్లు, కొత్తపేట నాగేశ్వరరావు, సంజామల చిన్నయ్య, వెంకటాపురం నాగశేషు, పాతపాడు మహేష్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.